


దేశం గర్వించేలా తిరుపతి అభివృద్ధి

తిరుపతి నగర అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నట్లు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. - 8లో



డామిట్.. కథ అడ్డం తిరిగింది

చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ నేతల దొంగ ఓట్ల వ్యవహారం వెలుగులోకి వస్తోంది. - 8లో



తెప్పపై పార్థసారథి విహారం

గోవిందరాజస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా శ్రీపార్థసారథి స్వామివారు తెప్పపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. - 8లో

న్యూస్‌రీల్

22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

చంద్రగిరి : శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 22వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. 29 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రారంభంకానున్న నేపథ్యంలో ముందుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గురువారం వేకువజామున సుప్రభాతంతో శ్రీవారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం జరిపించనున్నారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టనున్నారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

చెంగాళమ్మకు స్వర్ణాభరణాలు



కాసుల హారం అందిస్తున్న దాతలు

సూళ్లూరుపేట : పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి సూళ్లూరుపేటకు చెందిన సున్నం ఏడుకొండలు అనే దాత కుటుంబీకులతో కలిసి 95 గ్రాముల బంగారు కాసుల హారం వితరణగా అందించారు. ఆదివారం ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లుకు అందజేశారు. అలాగే శ్రీసిటీలో పనిచేస్తున్న శంకర్ అనే దాత 7 గ్రాముల బంగారు తాళిబొట్లు రెండు, ఒక నల్లపూసల దండను అమ్మవారికి విరాళంగా అందించారు.

నేడు కలెక్టరేట్‌లో 'స్పందన'

తిరుపతి అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

గూడూరు 'స్పందన'కు కలెక్టర్

గూడూరురూరల్ : పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న స్పందన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొననున్నట్లు ఆర్‌డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు.



ఆనందం: మనవడిని చూసి చేయి ఊపుతూ మద్దతు తెలుపుతున్న వృద్ధురాలు

రాప్తాడులో జన సునామీ ఎగసిపడింది. సంక్షేమ ప్రదాతను చూసి ఉప్పొంగి పోయింది. అభిమాన నాయకుడితో జతకలిసింది. జయహో జగన్ అంటూ మార్మోగించింది. మా నమ్మకం నువ్వేనంటూ హోరెత్తించింది. ప్రతిపక్షాలకు వణుకు పుట్టించేలా రణ నినాదం చేసింది. వై నాట్ 175 అంటూ నలుదిక్కులా నినదించింది. పెత్తందారులతో పోరుకు 'సిద్ధం' అని ప్రకటించింది. ప్రతిపక్షాల నక్కజిత్తులను చిత్తు చేస్తామని స్పష్టం చేసింది. వైఎస్సార్ సీపీ శ్రేణులను సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన రాయలసీమ స్థాయి 'సిద్ధం' సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

జన సునామీ





రాప్తాడు వద్ద ఆదివారం నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు పోటెత్తిన జనవాహినిలో ఓ భాగం (ఇన్‌సెట్) ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- దద్దరిల్లిన రాప్తాడు
- సీమవాసుల సమరోత్సాహం
- మార్మోగిన జగన్నినాదం
- అడుగడుగునా నీరాజనం
- అంచనాలకు మించి తరలివచ్చిన జనం
- సీఎంతో జతకలిసిన లక్షలాది గొంతుకలు

అనంతపురం: ప్రతి పేద బాగుండాలని పరితపించారాయన. ఎక్కడా అవినీతికి తావులేకుండా ఇంటింటికీ సంక్షేమ పథకాలు చేరవేశారాయన. పార్టీలు, కులాలు, మతాలు అనే తేడా లేకుండా కోట్లాది మందికి మేలు చేకూర్చాయన. మరి అలాంటి వ్యక్తి స్వయంగా తమ ప్రాంతానికే వస్తే ఇంకేమైనా ఉందా. అభిమానం తరంగమైపోదూ! సరిగ్గా అదే జరిగింది. సార్వత్రిక ఎన్నికలకు సమరశంఖం మోగిస్తూ రాప్తాడులో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' సభకు జనం పోటెత్తారు. రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో అతి పెద్ద ప్రజా సభకు రాప్తాడు వేదికైంది. సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు పార్టీ శ్రేణులే కాకుండా జనం భారీగా తరలివచ్చారు. సునామీని తలపించారు. అంతులేని అభిమానాన్ని చాటారు. తండోపతండాలుగా వచ్చిన జనసందోహంతో సభా స్థలం కిక్కిరిసిపోయింది. ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు ఇంత పెద్ద స్థాయిలో జనం పోటెత్తడం బహుశా ఇదే ప్రథమం!

మండుటెండను సైతం లెక్కచేయకుండా..

రాయలసీమ పరిధిలోని 52 అసెంబ్లీ నియోజకవర్గాలు, 7 పార్లమెంట్ నియోజక వర్గాల నుంచి వందలాది బస్సులు, వేలాది వాహనాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభిమాన నేత రాక కోసం ఎదురు చూశారు. 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సభా స్థలం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకే జనంతో నిండిపోయింది. దీంతో చాలామంది జాతీయ రహదారిపై నిల్చునే సీఎం ప్రసంగాన్ని విన్నారు. వచ్చిన వారికి అసౌకర్యం కలగకుండా గ్యాలరీల వద్ద చల్లని మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచారు.

పంచ్ డైలాగ్‌లతో దద్దరిల్లిన సభ

సీఎం జగన్ తన ప్రసంగంతో శ్రేణులను హోరెత్తించారు. దాదాపు 75 నిమిషాల పాటు ప్రసంగించిన ఆయన.. గత 57 నెలల్లో పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలను వివరించారు. మధ్యమధ్యలో పదునైన పంచ్ డైలాగ్‌లతో అందరినీ ఆకట్టుకున్నారు. 'విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరుగుతున్న యుద్ధం.. 'సీమ'లో సముద్రం లేకపోవచ్చు.. కానీ నేడు రాప్తాడులో జన సముద్రం చూడొచ్చు.. ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లో తిరుగుతూ ఉండాలి. సైకిల్ ఎప్పుడూ బయట ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎప్పుడూ సింక్‌లో ఉండాలి'' అంటూ ఆయన పేల్చిన పంచ్ డైలాగ్‌లకు లక్షలాది గొంతుకలు అనుకూలంగా ప్రతిధ్వనించాయి. ''చొక్కా మడతేసి.. బాబు కుర్చీని సైతం మడతేసి చీపురుతో ఊడ్చి వాళ్ల పార్టీని మడతేయడానికి సిద్ధంగా ఉన్నారా?' అని సీఎం జగన్ అన్నప్పుడూ 'మేమూ సిద్ధమే' అంటూ గొంతెత్తారు. ముఖ్యమంత్రి ప్రసంగించినంత సేపూ ఈలలు, చప్పట్లతో మద్దతు పలికారు. 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేయకపోగా అవినీతి, అభూత కల్పనలతో పాలన సాగించారని విమర్శించినపుడు 'నిజం' అంటూ ప్రజలు మద్దతు తెలిపారు. పెత్తందార్లు, పేదవారికి మధ్య జరిగే యుద్ధానికి 'సిద్ధమా' అని సీఎం జగన్ అన్నప్పుడు 'సిద్ధం' అంటూ నినదించారు.

నడిచొచ్చి.. ఉత్సాహం నింపి

మధ్యాహ్నం 3.40 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం జగన్ వేదికపై ఉన్న నాయకులను పేరుపేరునా పలకరించారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభా స్థలం మొత్తం కవర్ చేస్తూ ఫ్యాన్ ఆకారంలో ఏర్పాటు చేసిన వాక్ వే వద్దకు చేరుకున్నారు. 10 నిమిషాల పాటు ప్రజలందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగి ఉత్సాహం నింపారు.



మేమూ నీవెంటే...

''ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వలంటీర్లు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తున్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరి ఇంటి ముంగిటకే చేరుస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. కోవిడ్ కష్టాల్లోనూ ప్రాణాలకు తెగించి సేవలందించారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ.. ఉత్తమ పనితీరును కనబరుస్తున్న వలంటీర్లే మా బలం.. బలగం'' అని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతి ఎస్వీయూ ఆడిటోరియంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని సేవా సైనికులను ఘనంగా సత్కరించారు.



వలంటీర్లకు గిఫ్ట్ బ్యాగులు అందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ఆదరించిన వారికి అండగా ఉందాం..

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు సేవలు అందించేందుకే ప్రత్యేకంగా వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన పరిపాలనాదక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వ్యక్తిత్వ వికాసనిపుణుడు చిరంజీవి కొనియాడారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం అందించి ఆదరించిన జగనన్నకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంతో వలంటీర్లు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తుడా వీసీ డాక్టర్ వెంకటనారాయణ, డీఎల్‌డీఓ సుశీలాదేవి పాల్గొన్నారు.

సేవకు వందనం

- రాష్ట్రం గర్వపడేలా వలంటీర్ వ్యవస్థ
- సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్లు
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- చంద్రగిరి నియోజకవర్గంలోని 2,137 మంది వలంటీర్లకు ఘన సత్కారం

తిరుపతి రూరల్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్న వలంటీర్ల సేవలు మరువలేమని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు.ఆదివారం తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని 2,137 మంది వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి తమ సొంత నిధులతో ప్రతి వలంటీరుకు రెండు వస్తువులతో కూడిన బహుమతులను అందించారు. అనంతరం మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన అంటే నేరుగా ప్రజలకు సేవ చేయడమని గుర్తించి, అవినీతికి తావులేని వలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వెల్లడించారు. కోవిడ్ మహమ్మారి వేలాది మందిని పొట్టన పెట్టుకున్న విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన జగనన్న సైన్యానికి సెల్యూట్ అని చెప్పారు. వలంటీర్లను చూసి రాష్ట్రం గర్విస్తోందన్నారు. ఈ వ్యవస్థకు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రశంసలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దగ్గర నుంచి పరిశీలిస్తోంది, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తోంది వలంటీర్లే అని వివరించారు. ప్రభుత్వంపై ఎవరు నిందలు వేసినా నిజాలు చెప్పగలిగిన సత్యసారథులు వలంటీర్లే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. గడప గడపకు మీరే ఆత్మీయ బంధువులని తెలిపారు. వేకువజామునే సామాజిక పింఛన్లు అందిస్తున్న సమాజ సేవకులు వలంటీర్లు అని ప్రశంసించారు. నాలుగేళ్లలో ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే రూ.2,187 కోట్ల విలువైన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంలో వలంటీర్లు పాత్ర కీలకమని వివరించారు.



ఎస్వీయూ ఆడిటోరియంలో కిక్కిరిసిన వలంటీర్లు

24న తిరునగరి ఆవిర్భావ దినోత్సవం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష తదితరులు

- రాజకీయాలకు అతీతంగా వేడుకలు
- టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి సిటీ : పవిత్ర పుణ్యస్థలం తిరుపతి ఆవిర్భావదినోత్సవాన్ని ఈనెల 24వ తేదీన తిరునగరి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా శ్రీగోవిందరాజస్వామి ఆలయ ముఖద్వారం వద్ద నిర్వహించనున్నట్లు టీటీడీ బోర్డు చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. టీటీడీ, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా తిరుపతి 864వ ఆవిర్భావదినోత్సవాన్ని ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జగద్గురు శ్రీరామానుజాచార్యుల అమృత హస్తాల మీదుగా 1130 సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన నగరం ఆవిర్భవించదని వెల్లడించారు. శ్రీవారికి నిత్యసేవలందించే అర్చకులకు నివాసస్థలమైన బ్రాహ్మణ అగ్రహారంగా తొలుత పేరొందిందిదన్నారు. అనంతరం గోవిందరాజపురం గాను, రామానుజపురం గాను పేరుగాంచి అంచెలంచెలుగా ఎదుగుతూ 1255సంవత్సరంలో తిరుపతిగా రూపుదిద్దుకుందని వివరించారు. ప్రపంచంలో ఏ నగరానికి లేనివిధంగా ఆవిర్భావ దినోత్సవం తిరుపతికి ఉండడం శ్రీవారు ప్రసాదించిన మహాభాగ్యంగా అభివర్ణించారు. గోవిందరాజ స్వామి ఆలయంలో సంస్కృతంలో ఆవిర్భావ ఆనవాళ్లు ఉన్నాయని, అదేవిధంగా గోపుర శాసనాలలో జగద్గురు రామానుజాచార్యులు తిరుపతికి విచ్చేసిన విషయాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్ తరాలు సైతం తిరుపతి ఆవిర్భావదినోత్సవాన్ని ఏటా పండుగలా జరుపుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ శిరీష, పాలగిరి ప్రతాప్‌రెడ్డి, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేట్ రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా సమష్టి కృషి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేయాలని పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌జీఆర్ భవనంలో పార్టీ శ్రేణులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజల ఇంటి ముంగిటకే చేరుస్తున్నారని తెలిపారు. ఆదర్శవంతంగా సుపరిపాలన అందిస్తున్న జగనన్న జనం గుండెల్లో ఉన్నారని వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా, జన్మభూమి కమిటీ పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. జగనన్న పాలనలో నియోజకవర్గంలోని మొత్తం 107 సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనులకు రూ.20కోట్లు మంజూరు చేశారని వివరించారు. అదే గత టీడీపీ హయాంలో కేవలం రూ.5కోట్లే వెచ్చించారని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంపై ప్రత్యేక ప్రేమతో జగనన్న అదనంగా ఒక్కో సచివాలయానికి అదనంగా రూ.50లక్షలు కేటాయించారని స్పష్టం చేశారు. ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణయాచేంద్ర మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

24న కుమారధార తీర్థ ముక్కోటి

తిరుపతి(అలిపిరి): తిరుమలలో ఈనెల 24వ తేదీన శ్రీ కుమారధార తీర్థ ముక్కోటిని ఘనంగా నిర్వహించనున్నట్టు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ఈ పర్వదినాన భక్తులు తీర్థ స్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. ప్రకృతి సౌందర్యాల నడుమ కుమారధార తీర్థంలో స్నానమాచరించడాన్ని భక్తులు ప్రత్యేకంగా భావిస్తారని చెప్పారు.

రోబో ట్రాక్ విజేత 'తిరుపతి ఐఐటీ'



రోబోను రూపొందిస్తున్న విద్యార్థులు

తిరుపతి(అలిపిరి): తిరుపతిలోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులుగా ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహించిన రోబో ట్రాక్– 2024 పోటీల్లో తిరుపతి ఐఐటీ థండర్ బోల్ట్ బృందం విజేతగా నిలిచింది. తిరుపతి–ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్, తిరుపతి-చాప్టర్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన పోటీల్లో ఏపీ, కర్ణాటక నుంచి నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా లైన్ ఫాలోయింగ్ రోబోట్లు రూపొందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన థండర్ బోల్ట్ బృందానికి సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ చేతుల మీదుగా రూ. 5 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ, ప్రశంసాపత్రం అందించారు. ఐఐటీ ఒంగోలుకు చెందిన నూబ్ రోబోట్ బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరికి రూ. 3 వేలు నగదు, ట్రోఫీ, ప్రశంసాపత్రం అందజేశారు. బెంగళూరులోని రామయ్య పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎస్– లాజిక్స్‌కు తృతీయ బహుమతి లభించింది. కార్యక్రమంలో ఎస్వీయూ మాజీ వీసీ ప్రొఫెసర్ రాలపల్లి రామమూర్తి, ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం క్యూరేటర్ సుదీప్తో సాహా, పురుషోత్తం పాల్గొన్నారు.

క్లుప్తంగా

సత్తెమ్మతల్లికి పాల పొంగళ్లు



పొంగళ్లు పెట్టుకునేందుకు తరలివస్తున్న అగ్రహారం వాసులు

కలువాయి: తోపుగుంటలో వెలసిన గ్రామదేవత సత్తెమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అగ్రహారానికి చెందిన భక్తులు పాల పొంగళ్లు పొంగించారు. ఈసందర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలు, కూరగాయలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్తెమ్మకు పొంగళ్లు సమర్పించారు. కార్యక్రమానికి మంగళవాయిద్యాల నడుమ పెద్దసంఖ్యలో గ్రామస్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో భక్తులకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ పైకప్పుకు మరమ్మతులు



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయ పైకప్పు మరమ్మతు పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఆలయ పైకప్పు లీకేజీ కారణంగా భక్తులు ఇబ్బంది పడుతుండడంతో ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వరరావు సుమారు రూ.4కోట్ల వ్యయంతో మరమ్మతులు చేయించేందుకు ముందుకువచ్చారు. ఈ సందర్భంగా దాత, కుటుంబీకులకు ఆలయ కమిటీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరరావు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. వారికి దక్షిణామూర్తి వద్ద ప్రత్యేక ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ పైకప్పు వద్దకు చేరుకుని మరమ్మతు పనులు ప్రారంభించారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుపతి(అలిపిరి): తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 5 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శనివారం అర్ధరాత్రి వరకు 71,021 మంది స్వామివారిని దర్శించుకున్నారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టిక్కెట్లు లేని వారికి 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.


డామిట్..కథ అడ్డం తిరిగింది

చంద్రగిరిలో అక్రమంగా దొంగ ఓట్లను నమోదు చేయించి ఎన్నికల్లో గెలిచేందుకు కుట్రలు పన్నుతున్నారంటున్న టీడీపీ నేతల అసత్య ప్రచారాలకు తెరపడింది. పచ్చ నేతలు వక్రమార్గాల్లో తాము నమోదు చేసిన నకిలీ ఓట్ల బాగోతం ఎక్కడ బయట పడుతుందోనన్న భయంతో ఇన్నాళ్లుగా ప్రభుత్వంపై, వైఎస్సార్‌సీపీపైనా బురదజల్లుతూ వచ్చారు. తాజాగా చంద్రగిరిలో నిర్వహించిన సర్వేలో వందల సంఖ్యలో టీడీపీ సానుభూతిపరుల డబుల్ ఎంట్రీ ఓట్లను అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఇందులో మృతి చెందిన మహిళను కూడా తెలుగుదేశం నాయకులు వదలకపోవడం గమనార్హం. టీడీపీ నీచరాజకీయాలపై జనం సర్వత్రా మండిపడుతున్నారు.


- చంద్రగిరిలో బయటపడిన టీడీపీ దొంగ ఓటర్ల బాగోతం
- కుప్పలు తెప్పలుగా నకిలీ ఓట్ల నమోదు
- ఒకే చిరునామాతో తెలుగు తమ్ముళ్ల డబుల్ ఎంట్రీలు
- టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడికి రెండు మండలాల్లోనూ ఓటు..
- మృతి చెందిన మహిళనూ వదలని వైనం
- విదేశాల్లో ఉంటున్న ఎన్‌ఆర్‌ఐకు సైతం రెండు చోట్ల..
- టీడీపీ కార్యకర్తకు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో..




అమెరికాలో ఉంటున్న నరేష్ పేరిట రెండుచోట్ల నమోదైన ఓటు



ఒకే చిరునామాతో రెండు ఓట్లను నమోదు చేసుకున్న ప్రకాష్ రెడ్డి






టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ధనుంజయలునాయుడు, ఆయన తండ్రి దామోదర నాయుడుకు రెండు చోట్లా ఓటరు జాబితాలో పేర్లు

చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఎలాగైనా గెలిపించుకోవాలని ఆ పార్టీ నాయకులు చేసిన దొంగఓట్ల బాగోతం బెడిసి కొట్టింది. వెంటిలేటర్‌పై ఉన్న టీడీపీని ఎలాగైనా చంద్రగిరిలో గెలిపించుకోవాలని నాయకులు కుట్రలకు తెరదీశారు. గుట్టుచప్పుడు కాకుండా తమ సానుభూతిపరులు, కార్యకర్తలు, నాయకుల పేర్లపై కుప్పలుతెప్పలుగా దొంగ ఓట్లను నమోదు చేయించారు. తల బాగోతం బయటపడకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు దొంగ ఓట్లను నమోదు చేయిస్తున్నారంటూ అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేస్తూ, వారి దృష్టిని మళ్లించారు. అయితే వారు తవ్విన గోతిలో వారే పడి, దొంగ ఓట్ల బాగోతం ఒక్కొక్కటిగా బయటకు రావడంతో ప్లాన్ అడ్డం తిరిగిందంటూ తలలు పట్టుకుంటున్నట్లు సమాచారం. అక్రమంగా దొంగ ఓట్లను నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, దరఖాస్తు చేసిన వారిపై కూడా ఈసీ కఠినంగా వ్యవహరించాలని ఓటర్లు కోరుతున్నారు.

ఇవిగో ఆధారాలు..!

- చంద్రగిరి మండలం రామరెడ్డిపల్లె పంచాయతీ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసాని ధనుంజయుల నాయుడు ఇంటి నంబరు 1–126/ఏ నివాసం చిరునామాతో ఓటు హక్కు పొందాడు. అయన తండ్రి దామోదర నాయుడు కూడా అదే చిరునామాతో ఓటు హక్కు పొందాడు. అదే విధంగా రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం పంచాయతీ పార్వతీపురం గ్రామంలో డోర్ నంబర్ 7–76/1 చిరునామాతో ధనుంజయలు నాయుడు, ఆయన తండ్రి దామోదర నాయుడు దొంగ ఓట్లను కలిగి ఉన్నారు.
- చంద్రగిరి పాతపేట దిగువవీధికి చెందిన టీడీపీ కార్యకర్త లవిడి మహేష్ రాజు ఒకే ఇంటి నంబరు 17–90తో ఐఏఎక్స్1694983, ఐఏఎక్స్1621722 నంబర్లతో పోలింగ్ బూత్ 147, 148లో రెండు ఓట్లను కలిగి ఉన్నాడు.
- పాతపేట అక్కగార్ల కాలనీకి చెందిన కేశవ నాయుడు కుమారుడు వి.నరేష్‌కు ఇంటి నంబరు 22–163, 22–148 నంబర్లతో ఐఏఎక్స్0709857, ఐఏఎక్స్ 2272819 ఎపిక్ నంబర్లతో బూత్ నంబరు 144, 145లో రెండు చోట్లా ఓటు ఉంది. ప్రస్తుతం నరేష్ వివాహం చేసుకుని అమెరికాలో ఉంటున్నాడు. అమెరికాలో ఉంటున్న వ్యక్తికి ఇక్కడ రెండు చోట్ల ఓటు ఎక్కించడం విస్మయానికి గురి చేస్తోంది.
- చంద్రగిరి పాతపేట అక్కగార్ల కాలనీకి చెందిన ప్రకాష్ రెడ్డికి ఒకే ఇంటి నంబరు 22–135తో 143, 145 పోలింగ్ బూత్‌లలో ఎపిక్ నంబర్లు ఐఏఎక్స్1562405, ఐఏఎక్స్1315523తో రెండు చోట్ల ఓటు హక్కు ఉంది.
- పాతపేట అక్కగార్లకాలనీకి చెందిన టీడీపీ మైనారిటీ కార్యకర్త షేక్ బాబు ఇంటి నంబరు 22–214లో నివాసం ఉంటున్నాడు. ఇతని భార్య షమీమ్ షేక్ ఒకే ఇంటి నంబరుతో ఐఏఎక్స్0746834, ఐఏఎక్స్0648394 నంబర్లతో పోలింగ్ బూత్ 143, 144లో రెండు ఓట్లు కలిగి ఉంది.



మూడు నెలల క్రితం మృతి చెందిన నాగమ్మకు ఇటీవల ఓటు హక్కు కల్పించిన టీడీపీ నాయకులు

- పాతపేట అక్కగార్లకాలనీకి చెందిన టీడీపీ సానుభూతిపరుడు విశ్వనాథ నాయుడు ఇంటి నంబరు 21–48లో నివాసం ఉంటున్నాడు. ఈయన భార్య నాగమ్మ గత నవంబరు నెలలో మూడు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. టీడీపీ నాయకులు మాత్రం దాన్ని రద్దు చేయించకుండా ఐఏఎక్స్2747418 నంబరుతో ఆమెను ఓటరుగా నమోదు చేయడం గమనార్హం.



అక్కగార్లకాలనీ మైనారిటీ కార్యకర్త షేక్ బాబు భార్య షమీమ్ షేక్‌కు రెండు ఓట్లు నమోదు చేసిన టీడీపీ నేతలు

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు



నేతలకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి

ఏర్పేడు: మండలంలోని రాజులపాళెం గ్రామానికి చెందిన టీడీపీ సర్పంచ్, మ రో 20 మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆదివారం పాపానాయుడుపేటలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజులపాళెం సర్పంచ్ సుభాష్‌చంద్రబోస్, తోకల శేఖర్, పల్లం భాస్కరయ్య, పల్లం చిన్నయ్య, తోకల వెంకటాచలపతి, రమేష్, నందకిషోర్, లక్ష్మయ్య, తిరుపాలయ్య, గోపయ్య తదితరులకు ఎమ్మెల్యే,ఎంపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ లలిత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, కో–ఆప్షన్ సభ్యు డు బత్తిశెట్టి, నాయకులు పరమాల చంద్రశేఖర్, రమేష్,సుబ్రమణ్యం, లోకనాథరెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే 'వన్నెకుల' ఉన్నతి



ఐక్యత చాటుతున్న వన్నెకుల క్షత్రియులు

తిరుపతి కల్చరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే వన్నెకుల క్షత్రియుల ఉన్నతికి మార్గం సుగమమైందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం తిరుపతిలోని కార్యాలయంలో ఆయన శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని వన్నెకుల క్షత్రియులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. వన్నెకుల క్షత్రియుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బీసీల పార్టీ అని నమ్మి దశాబ్దాలుగా టీడీపీ వెంట ఉంటే వన్నెరెడ్లను మోసం చేశారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వన్నెకుల క్షత్రియులకు నామినేటెడ్ పదవుల్లో అగ్రస్థానం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. వన్నె రెడ్లను గుర్తించి, పిలిచి మరీ జిల్లాలో రెండు ఎమ్మెల్సీ పదవులను జగనన్న కల్పించారని తెలిపారు. అదే టీడీపీ ఇప్పటి వరకు ఒక్క ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలని సూచించారు. సమావేశంలో వన్నెకుల క్షత్రియులు వడ్లతాంగాళ్ బాలాజీ, రత్నంరెడ్డి, బజాజ్ మురళి, సర్పంచ్ గురవారెడ్డి, బందారుపల్లె జనార్దన్ రామచంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మహిళా వర్సిటీకి మహర్దశ



శ్రీపద్మావతి మహిళా వర్సిటీ

తిరుపతి సిటీ : శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి మహర్దశ పట్టనుంది. వర్సిటీని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు మేరకు వర్సిటీ అధికారులు ఇటీవలే నిధుల కేటాయింపు నిమిత్తం అవసరమైన పత్రాలను యూజీసీ, కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. శనివారం దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పీఎం–యూఎస్‌హెచ్‌ఏ) పథకం కింద రూ.100 కోట్లు మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా వర్సిటీలో అధునాతన టెక్నాలజీతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటు, నాణ్యమైన బోధనా పద్ధతులు, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా విద్యార్థినులకు సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, భవనాల నిర్మాణం, నూతన విద్యా విధానం అమలు, సరికొత్త పరిశోధనలను ప్రోత్సహించడం, ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా విద్యార్థినుల తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వీసీ భారతి మాట్లాడుతూ కేంద్రం మంజూరు చేసిన నిధులతో మరింత ఉత్సాహంగా వర్సిటీ అభివృద్ధికి పునరంకితమవుతామన్నారు. నిధుల మంజూరులో సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యామండలికి కృతజ్ఞతలు తెలిపారు.

దేశం గర్వించేలా తిరుపతి అభివృద్ధి



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



శివజ్యోతినగర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : నగరంలోని ఎల్‌ఐసీ రోడ్డులో ఉన్న ఊతుకుంటతోపాటు అయ్యప్ప కాలనీ, శివజ్యోతినగర్, ప్రగతినగర్, ఎర్రమిట్ట వాసులతో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించేలా తిరుపతి అభివృద్ధి చేస్తున్నామని, మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు తిరునగరి ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను శాలివాహన అసోసియేషన్ అధ్యక్షుడు కేశవులు, కార్పొరేటర్ డాక్టర్ అనీష్‌రాయల్ పర్యవేక్షించారు.

ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల కోసం చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వలసలు పోకుండా పుట్టిన తిరుపతిలోనే జాబ్ చేసుకునేలా పెద్ద పెద్ద ఐటీ కంపెనీలను తీసుకురానున్నట్లు వెల్లడించారు. తిరుపతిలోని ఓ హోటల్లో ఐటీ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని శెట్టిపల్లి వద్ద ఐటీ కంపెనీలను తీసుకొచ్చి తిరుపతిని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేతలు ఊతుకుంట మోహన్, చాంద్‌బాషా, మునియాదవ్, పవన్ రాయల్, విష్ణు, చిన్న, అమరనాథరెడ్డి, వసంత, వినోద్, కిరణ్‌యాదవ్, వేణుగోపాల్, శీను, అచ్యుత్ పాల్గొన్నారు.

సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

నాగలాపురం : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఎంపికైన జట్లు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నదొరై సుధా, ఎంపీపీ శ్యామ్, సచివాలయ కన్వీనర్ దేశప్పన్ పాల్గొన్నారు.

తెప్పపై పార్థసారథి విహారం



తెప్పపై ఊరేగుతున్న దేవదేవేరులు

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం సాయంత్రం తెప్పపై రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారథిస్వామి విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 9.45 నుంచి 10.30 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు.అనంతరం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు స్వామి వారు దేవేరులతో కలిసి తెప్పపై కొలువుదీరి పుష్కరిణిలో ఐదు ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల భక్తి సంకీర్తనలు, భజనలు ఆకట్టుకున్నాయి. సోమవారం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, ఆలయ ఏఈఓ మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అడవిలో గున్న ఏనుగు కళేబరం



ఏనుగు కళేబరం

చంద్రగిరి): చంద్రగిరి మండల పరిధిలోని కూచువారిపల్లి అటవీ ప్రాంతంలో ఏడాది వయస్సు ఉన్న గున్న ఏనుగు కళేబరాన్ని కూంబింగ్ నిర్వహిస్తున్న అటవీ అధికారులు ఆదివారం గుర్తించారు. 20 రోజులుగా 18 ఏనుగుల గుంపు యల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. మృతి చెందిన గున్న ఏనుగు ఆ గుంపునకు చెందినదిగా భావిస్తున్నారు. ఆ కళేబరానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. తల్లి నుంచి విడిపోవడం కానీ, అనారోగ్యంతో కానీ 10 రోజుల కిందట మృతి చెందినట్లు ఎఫ్‌ఆర్‌వో దత్తాత్రేయ తెలిపారు.

ఎస్వీయూలోగ్రూప్‌-2 మాక్ టెస్ట్



పరీక్షకు హాజరైన విద్యార్థులు

తిరుపతి సిటీ : ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రూప్–2 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులకు ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మాక్ టెస్ట్ నిర్వహించారు. ప్రొఫెసర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన ఏపీపీఎస్సీ నిర్వహించనున్న గ్రూప్–2 పరీక్షపై వర్సిటీ విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మాక్ టెస్ట్ నిర్వహించామన్నారు. పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఇలాంటి మాక్ టెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. మాక్ టెస్ట్‌కు సుమారు 150 మంది హాజరైనట్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry. 9381287629

Real Estate

PLOT FOR SALE
■ TTDఉద్యోగుల ఇల్ల స్థలాల పక్కన తిరుపతి IIT దగ్గర అయోధ్య టౌన్ షిప్ నందు ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్: ✆ 9502774175, 7995992114.

TO-LET
■ 3BHK& 2BHK Flats are available for Rent in Karakambadi Road, Tirupati with latest Aminities & Cupboards, Car Parking, 24 Hrs Water, etc & As per Vasthu, 9848226551.

Services

■ రుణాలు,వ్యక్తిగత,వ్యవసాయం,వ్యాపార రుణం,తక్కువవడ్డీ రేటు,సిబిల్‌అవసరంలేదు, NPAకూడా దరఖాస్తు చేసుకోవచ్చు,ఏజెంట్స్ కావలెను. అర్జున్ ఫైనాన్స్, పార్టిటా, 7627832084.

Wanted

■ నూతక్కారుపేట ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ సిబ్బంది కావలెను. విద్యార్హత: 10th/ఇంటర్,వయస్సు:50సం.లోపు, సెక్యూరిటీ గార్డ్ జీతం:12,000,ASO జీతం: 14,000. 8 గం.ల డ్యూటీ, EPF, ESI, రూము, భోజన సదుపాయం కలదు. ✆ 76808 48899.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 9177798828

■ అకౌంట్స్ బిల్స్ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన M/F సెక్యూరిటీ ఏజెన్సీలో అనుభవం కలిగిన Ex-Army, జీ: 15,000 తిరుపతిలో కావలెను. 7396016024, 9705406949.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మెసేజ్‌లు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 95027 12418, 90806 12463

■ కష్టపడే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 15000-40000. ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్ 9391753308.

■ చిత్తూరు నందు 70 సంవత్సరాల మహిళకు వంటపని ఇంటిపని చేసి తోడుగా ఉండు 40 సంవత్సరాల పైబడిన మహిళ కావలెను. ఉచిత భోజనం, వసతితో తగిన జీతం ఇవ్వబడును. సంప్ర. 9083379045, 7013778656

■ మార్చి మొదటి వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి, వంట పనులు చేయుటకు ఆడమనిషి కావలెను. అమెరికా విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ✆ 92904 15199

■ మెడ్‌ప్లస్ ఫార్మసీ తిరుపతి లోని మెడికల్ షాప్‌లో పని చేయుటకు ఫార్మసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం కలవారు కావలెను. PH: 6281093828, 9392900473.

■ కష్టపడే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 15000-40000. ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్ 9391753308.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ...
... ఈ విషయాన్ని గమనించగలరు.

